16 పేజీలు సంపుటి 7 సంచిక 6 అనన్య ప్రచారంగల సినీ పక్షపత్రిక 15-9-78 1 రూపాయి

72 ఏళ్లు జీవించి సరాసరి స్వర్గానికే వెడతారంట రామారావు



ఆర్నెల్లలో ఫిలింకాలనీ: ఛలో హైద్రాబాద్!

ఎడిటర్స్ మెయిల్

అజీజ్ బాబు—భువనగిరి

మా కాలేజీలో ఓఅబ్బాయి ఓఅమ్మా యిని చూసి 'గాలి మళ్ళింది నీపైన' అంటూ పాట పాడితే ఆ అమ్మాయి ప్రిన్సిపాల్‌కు రిపోర్టు యిచ్చింది....?

ప్రిన్సిపాల్ ఏంపాట పాడినట్టు ఆ తర్వాత !

ప్రస్తుతం వస్తున్న సినిమా పాటలు అమ్మాయిల్ని పీడించడానికి పనికొస్తున్నాయి. ఏమంటారు ?

అబ్బాయిలకు అంతధైర్యం రావాలంటే పై జనరేషన్‌లోనే సాధ్యం. ఈ జనరేషన్‌కి యింకా భయాలు చావలేదు !

'అందాల గంధాలు పూసేయనా?' అంటుంది ఒక పాటలో అమ్మాయి. అంటే ?

తర్వాత కడుక్కోవలసిన అవసరాన్ని గుర్తు చెయ్యడానికి !

నటి మమత బాగానేవుంది. కాని ఛాన్సులు రావడంలేదు. ఏమిటో కారణం ?

కేవలం నిర్మాతలూ దర్శకులే పైకి తెస్తారనుకోవడం !

మందలపురోశయ్య—బండ్లవారి పాలెం

సింహబలుడు ఏవరేజిగా పోతోంది. ఎందుకండి అన్ని లక్షల ఖర్చు ?

శుద్ధ దండగ అని ప్రత్యక్షంగా నిరూపించడానికి !

కాగడా మొదటి పేజీ హెడ్డింగుల్లో వుండే విషయాలు లోపల వుండడంలేదేమిటండోయ్ ?

అప్పుడప్పుడు రాసిన మేటరుకు చోటు చాలక ముఖం వేలాడేసుకోవలసి వస్తోంది. కాని తర్వాత సంచికల్లో భర్తీ చేస్తున్నాం. ఇకముందు జాగ్రత్త పడతాం అని హామీ యిస్తున్నాను. జనతా ప్రోమిస్ కాదు, నమ్మండి!

అన్నా డి. ఎం. కె. నుంచి లతను తొలగించారట! ఎందుకు?

తొలగింపు కాదు. విడుదల !

పెద్దిరెడ్డి గణేష్‌బాబు—హైదరాబాద్

గత సంచికలో ఒక ప్రశ్నకు జవాబుగా సెంటిమెంటు చచ్చిన వాడికి సుఖం వుండదు అన్నారు. సెంటిమెంటు లేనివాడు తనకోసం మాత్రమే తను బ్రతుకుతాడు. అలాటివాడికి సుఖానికి కొరత ఏముంటుంది?

సుఖం అన్నది పంచుకునేది. స్వహస్త పాకం సుఖానికి కారణం కాదు. పంచుకోగలిగినప్పుడు సెంటిమెంటూ సోషలిజం రెండూ పుంజుకుంటాయి!

మీరంటున్నట్టుగా ఏ ఆడపిల్లా తలుపు చాటునుంచీ సావిట్లోంచీ యింట్లో వాళ్ళందరూ సినిమాకివెళ్ళాకా చోటివ్వదు—పెళ్ళాడతానంటే తప్ప—అంటున్నాడు నా ఫ్రెండ్. ఏమంటారు?

ఎక్కడ ప్రయత్నించినా ఆ'దుర్వార్తే' వినిపించిందేమో పాపం — సానుభూతి చూపడం మన ధర్మం !

ఆదిమానవుల్లా ఫ్రీ సెక్సేవస్తే దేశంలో ప్రోస్టిట్యూషన్ వుండదంటాను. ఏమంటారు ?

ఆదిమానవులకంటె వెనక్కిపోయాం మనం. యిప్పుడు జరుగుతున్నదంతా 'రాక్షస'మే. చూడ్డంలేదూ ఢిల్లీలో మర్డర్లూ మరోచోట కిడ్నాపింగ్‌లూ !

తనకు 48 అనీ తనింకా నవయువకుణ్ణే అనీ చెప్పుకున్నారు సి. నారాయణరెడ్డి. కామెంట్ ప్లీజ్ ?

కొత్తగా చేరే సినీమా హీరోకి వుండవలసిన వయస్సది. కాగా 'నవయువకుడే'!

వ్యక్తిత్వం అనే మాటకు నిర్వచనం ?

'అదో' 'యిదో' తనకంటూ ఒక ప్రత్యేకతను సృష్టించుకుని దాన్ని మనసారా నమ్మి ప్రవర్తించడం !

ఎస్. ఆర్. అవధాని—రాజమండ్రి

కోరికలు రగిలి మనసు మనసులో వుండనప్పుడు ఆడపిల్ల ఎలా ప్రవర్తిస్తుంది ?

ముఖం ప్రశాంతంగా ముడుచుకుంటుంది. కళ్ళకి చూపుంటుందిగాని వాటికొక గమ్యం వుండదు. రేడియో పెడుతుందిగాని పాట వినదు. 'అమ్మాయీ' అని పిల్చే అమ్మపిలుపు గాల్లో కలిసిపోతుంది. వూహల్లో కౌగలించుకుంటుంది. ఆలోచనల్లో అలసిపోతుంది. బోర్లా పడుకుని నలుగుతూ ఏమిటని అడిగితే 'తలనొప్పి' అంటుంది. పరికిణీ జారి పోగా కాళ్ళురెండూ పైకెత్తి పిక్కలు ఒరుసుకుంటుంది. ఎక్కడెక్కడో తీపి తీపి సలుపూ మరెక్కడో కాస్తంత చినుకూ—అదోరకం యాతన అది!

ఎన్. వెంకటరెడ్డి—మాచవరం

జీవితం అంటే ఏమిటో ఒక్కమాటలో చెప్తారా ?

కొందరికి అందుబాటులో వుండేదీ, కొందరికి అందనిదీ !

